సాక్షి శ్రీకాకుళం

శనివారం ၊ 23 ၊ మార్చి ၊ 2024



కన్నుల పండువగా..

కామ దహనోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీకూర్మం, శ్రీముఖలింగం తదితర ఆలయాల్లో జరిగాయి.


- IIలో



హుండీ ఆదాయం లెక్కింపు

నీలమణి దుర్గ హుండీ ఆదాయం లెక్కింపు చేశారు. 29 రోజులకు రూ.3.45 లక్షలు వచ్చింది.

- IIలో



న్యూస్‌రీల్

33 శాఖలకు పోస్టల్ బ్యాలెట్

శ్రీకాకుళం పాతబస్టాండ్: భారత ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే మీడియా ప్రతినిధులతో పాటు ఆయా శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. ఆయన రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్‌మెంట్ సిస్టం వినియోగాన్ని మెరుగుపరచాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే ఏ కార్యక్రమానికైనా ముందస్తు అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు.

‘అక్రమ మద్యంపై దృష్టి పెట్టండి’



చెక్‌పోస్టు వద్ద ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ, జాయింట్ డైరెక్టర్ గంగాధరం

ఇచ్ఛాపురం: ఆంధ్రా ఒడిశా సరిహద్దులోని పురుషోత్తపురం ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టు గుండా మద్యం అక్రమ రవాణా జరగకుండా దృష్టి సారించాలని ఎస్ఈబీ, పోలీస్ సిబ్బందికి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ, జాయింట్ డైరెక్టర్ డి.గంగాధరం సూచించారు. పురుషోత్తపురం ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టును అడిషనల్ ఎస్పీ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అక్రమ మద్యంను అరికట్టాలని అన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు, పట్టణ ఎస్ఐ వి.సత్యనారాయణ, ఎస్ఈబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.2.70 లక్షల నగదు సీజ్

వజ్రపుకొత్తూరు: ఎన్నికల విధుల్లో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహించిన సోదాల్లో రూ.2.70 లక్షల నగదు పట్టుకుని సీజ్ చేసినట్లు అధికారి భారత్‌రెడ్డి తెలిపారు. గురువారం అర్ధ రాత్రి సమయంలో బెండి గేట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది శ్రీకాకుళం నుంచి పలాస వైపు వస్తున్న కారుని ఆపి తనిఖీ చేయగా.. అందులో రూ.2.70 లక్షల నగదు లభ్యమైనట్లు తెలిపారు. కారులో ఉన్న వ్యక్తి ఆర్.రావు ఈ నగదుకు సంబంధించిన ఆధారాలు చూపించకపోవడంతో నగదుని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. నగదుని జిల్లా ట్రెజరీకి తరలించామని అన్నారు. రూ. 50 వేలకు మించి నగదుతో ప్రయాణం చేస్తే సరైన ఆధారాలు తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.

టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ డైరీ ఆవిష్కరణ

శ్రీకాకుళం పాతబస్టాండ్: రాష్ట్ర టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ 2024 డైరీని శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని ప్రాసిక్యూషన్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ మెట్ట మల్లేశ్వరరావు, ఇతర పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఇద్దరు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో సాఫ్ట్‌బాల్ సంఘ ప్రతినిధులు, పీడీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆలిండియా సబ్-జూనియర్స్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో యతిరాజుల పవన్ కుమార్ (కేశవరావుపేట, ఎచ్చెర్ల మండలం), పి.దేవిప్రియ (ఇప్పిలి, శ్రీకాకుళం రూరల్) ఉన్నారు. ఈ పోటీలు మహారాష్ట్రలోని ఔరంగబాద్ వేదికగా ఈనెల 29 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరగనున్నాయి. నేటి నుంచి అనంతపురం ఆర్‌టీడీ వేదికగా జరిగే శిక్షణ శిబిరాల కోసం శుక్రవారం ఇక్కడ నుంచి పయనమై వెళ్లారు. వీరికి సంఘ ప్రతినిధులు వీడ్కోలు పలికారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కలిదిండి నరసింహరాజు, ప్రధాన కార్యదర్శి సిగిలిపల్లి లక్ష్మిదేవి, జిల్లా కన్వీనర్ కలిదిండి వెంకటరామరాజు, చైర్మన్ బడగల హరిధర్, ఉపాధ్యక్షులు మెట్ట తిరుపతిరావు, పీఈటీ సంఘ నాయకులు ఎంపీ రమణ, ఎం.సాంబమూర్తి తదితరులు అభినందించారు.



అసమ్మతి మంటల్లో సైకిల్





టీడీపీ జెండాలను మంటల్లో వేస్తున్న టీడీపీ కార్యకర్తలు (ఇన్‌సెట్లో) విచార వదనంలో గుండ లక్ష్మీదేవి, అప్పలసూర్యనారాయణ

ఇన్నాళ్లూ సీట్ల కోసం సిగపట్లు.. ఇప్పుడు అసమ్మతి పోట్లు.. ఇదీ జిల్లాలో తెలుగుదేశం పాట్లు. ఈ సారి గెలుపు మాదే అని టీడీపీ నేతలు గంభీరంగా చేస్తున్న ప్రకటనలు, సవాళ్లు అన్నీ దాంబికాలేనని.. అభ్యర్థుల ఖరారు సమయంలోనే తేలిపోయింది. టికెట్ల కోసం పోటీ పడటం, ఎవరి మార్గాల్లో వారు ప్రయత్నాలు చేసుకోవడం సహజమే అయినా.. ఎవరికి టికెట్ లభించినా అందరూ కలిసి పార్టీని గెలిపించాల్సిన నాయకులే అనుచరులను రెచ్చగొట్టి ఆందోళనలు చేయించడం, ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామని, పార్టీ ఎలా గెలుస్తుందో చూస్తామని.. సవాళ్లు చేయడంతో జిల్లా కేంద్రం శ్రీకాకుళం, పాతపట్నం నియోజకవర్గాల్లో టీడీపీ పరిస్థితి ఒక్కసారిగా దిగజారిపోయింది.

- అభ్యర్థుల ప్రకటనపై టీడీపీలో ఆగ్రహ జ్వాల
- శ్రీకాకుళం, పాతపట్నంలో తిరుగుబాటు
- చంద్రబాబు, లోకేష్, అచ్చెన్న, రామ్మోహన్ ఫ్లెక్సీలను తగలబెట్టిన తెలుగు తమ్ముళ్లు
- శ్రీకాకుళంలో స్వతంత్ర్యంగా పోటీ చేస్తానని గుండ లక్ష్మీదేవి ప్రకటన
- కలమటకు మద్దతుగా పాతపట్నంలో మూకుమ్మడి రాజీనామాలు



శ్రీకాకుళంలో తెలుగు తమ్ముళ్ల ఆగ్రహ జ్వాలల్లో దగ్ధమవుతున్న ఆ పార్టీ గుర్తు సైకిల్, కరపత్రాలు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం:

టీడీపీలో సీటు కుంపటి అంటుకుంది. అభ్యర్థుల ప్రకటనతో రాజుకున్న నిప్పు ఆ పార్టీ జెండాల కాల్చివేత వరకు వెళ్లింది. టీడీపీ మూడో జాబితా ప్రకటన శ్రీకాకుళం, పాతపట్నం పార్టీ శ్రేణుల్లో ఆగ్రహానికి కారణమైంది. శ్రీకాకుళంలో గుండ లక్ష్మీదేవి, పాతపట్నంలో కలమట వెంకటరమణలను కాదని కోట్లు ముట్టచెప్పినవారికి టిక్కెట్లు ఇచ్చారంటూ టీడీపీలోని సీనియర్ కేడర్ రగిలిపోయింది. టిక్కెట్లను అమ్ముకుని పార్టీ కోసం అహర్నిశలు పనిచేసినోళ్లకి మొండి చేయి చూపారని కార్యకర్తలు మండిపడ్డారు. టీడీపీకి చెందిన కరపత్రాలు, బ్రోచర్లు, ఇతరత్రా మెటీరియల్‌ను తగలబెట్టి తమ నిరసన తెలియజేశారు. శ్రీకాకుళం, పాతపట్నం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన మంటలు రేగాయి. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవికి అన్యాయం జరిగిందని వారి అనుచరులు, కలమటను మోసం చేశారని ఆయన వర్గీయులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. త్వరలోనే తమ కార్యాచరణ తెలియజేస్తామని శ్రీకాకుళం నిరసనకారులు ప్రకటించగా, ప్రకటన చేయడమే తరువాయి కలమట అనుచరులు పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.

శ్రీకాకుళంలో నిరసన జ్వాల..

తెలుగుదేశం పార్టీ వద్దు.. సైకిల్ గుర్తు అసలొద్దు.. టీడీపీ జెండాలు.. చంద్రబాబు అజెండా మనకొద్దు అంటూ శ్రీకాకుళంలో ఆ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళంలో సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ, లక్ష్మీదేవి దంపతులకు పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని, ఆమెకు సీటు రాకుండా అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు అడ్డుకున్నారని తెలుగు తమ్ముళ్లు ఒంటి కాలితో లేచారు. గుండ లక్ష్మీదేవిని కాకుండా ఏ మాత్రం పట్టులేని గొండు శంకర్‌కు టిక్కెట్ ఇచ్చి, సీనియర్లకు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. అధికార పక్షం టిక్కెట్లు అమ్ముకుంటుందని ఆరోపణలు చేసిన చంద్రబాబు చేసిందేంటని, ఆ కోట్లు ఇచ్చిన వారికే టిక్కెట్లు ఇచ్చారని, వైఎస్సార్‌సీపీ సామాన్యులకు టిక్కెట్ ఇచ్చి మన్ననలు పొందుతోందని, టిక్కెట్లను అంగడి సరుకులా పెట్టి టీడీపీ ఏకంగా అమ్ముడుపోయిందని ఆగ్రహంతో రగిలిపోయారు. టిక్కెట్ ప్రకటించగానే గుండ లక్ష్మీదేవి అనుచరులంతా ఆమె నివాసం వద్దకు చేరుకుని రచ్చరచ్చ చేశారు. గుండ లక్ష్మీదేవికి టిక్కెట్ లేదని తేలిపోవడంతో వారి అనుచరులంతా టీడీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు, పార్టీ జెండాలు, ఆరు గ్యారంటీ కరపత్రాలను మంటల్లో వేశారు. చంద్రబాబు, లోకేష్ ఫొటోలను ధ్వంసం చేసి తగలెట్టారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ రామ్మోహన్‌నాయుడిని ఓడించి తీరుతామని శపథం చేశారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని గుండ ఫ్యామిలీపై అనుచరులంతా ఒత్తిడి చేశారు. తాము చెప్పిన మేరకు నడుచుకోవాలని, కాదూ కూడదంటే తమదారి తాము చూసుకుంటామే తప్ప గొండు శంకర్‌కు పనిచేసేది లేదని తెగేసి చెప్పేశారు. దీనిపై కార్యకర్తలందరితో సమావేశమై ఒక నిర్ణయం తీసుకుంటానని గుండ ఫ్యామిలీ చెప్పడంతో ఆందోళనకారులు వెనక్కి తగ్గారు.



ఆగ్రహంతో చంద్రబాబు ఫొటోఫ్రేమ్ అద్దం ధ్వంసం చేస్తున్న టీడీపీ కార్యకర్త

పొలిటికల్ హీట్

ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా: గుండ లక్ష్మీదేవి

శ్రీకాకుళం : శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా తాను బరిలో ఉంటానని మాజీ శాసనసభ్యురాలు గుండ లక్ష్మీదేవి చెప్పారు. శుక్రవారం సాయంత్రం కొందరు అనుయాయులతో సమావేశమైన అనంతరం ఆమె మాట్లాడుతూ తన అనుయాయుల అభీష్టం మేరకు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా ఆమెను పార్టీకి రాజీనామా చేయాలని, లేదంటే వైఎస్సార్‌సీపీలో చేరాలని కోరారు. అదీ కుదరదంటే ఇండిపెండెంట్‌గా బరిలో ఉండాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో వారు ఒప్పుకున్నారు. అప్పలసూర్యనారాయణ కూడా ఇండిపెండెంట్‌గా ఎంపీగా బరిలోకి దిగాలని కార్యకర్తలు కోరగా ఆదివారం జరిగే సమావేశంలో కలిసికట్టుగా ఓ నిర్ణయం తీసుకుందామని చెప్పారు.

పాతపట్నంలో మూకుమ్మడి రాజీనామాలు..

పాతపట్నంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణకు చంద్రబాబు మొండి చేయి చూపారు. అటు పార్టీకి, ఆటు క్యాడర్‌కు బాగా ఖర్చు పెడుతున్న మామిడి గోవిందరావును ఖరారు చేశారు. దీంతో కలమట అనుచరులు ఆగ్రహావేశాలతో ఊగిపోయారు. పార్టీ ఫిరాయించి వస్తే తమకిచ్చే గౌరవం ఇదేనా అని కలమటతో పాటు ఆయన అనుచరులు రగిలిపోయారు. పది కార్లు వేసుకుని, పదిమంది వెంట బెట్టుకుని, నియోజకవర్గంలో షో చేసిన వారికి టిక్కెట్ ఇచ్చారంటూ మండి పడుతున్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం ఎలా గెలుస్తుందో చూస్తామని సవాల్ చేశారు. ఈ సందర్భంగా పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్ఎన్‌పేట, కొత్తూరులో కలమటకు మద్దతుగా రోడ్డెక్కి టీడీపీ ఫ్లెక్సీలు, కరపత్రాలను తగలబెట్టారు. పార్టీ మండలాధ్యక్షులు సైతం రాజీనామా చేశారు. కోట్లు రూపాయలిచ్చినోడికి టిక్కెట్ ఇస్తే పార్టీ కోసం తొలి నుంచి పనిచేస్తున్న వారి పరిస్థితేంటని, రియల్టర్లకు అమ్ముడుపోయిన పార్టీకి ఎలా పనిచేస్తామని బాహాటంగానే తిట్టిపోశారు. చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు తదితరుల ఫ్లెక్సీలను కూడా మంటల్లో దహనం చేశారు. నిరసన ర్యాలీలు చేసి, కలమట అనుచరులంతా మూకుమ్మడిగా పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్టు ప్రకటించారు. మామిడి గోవిందరావు ఎమ్మెల్యే అభ్యర్థి ఏంటని, తామేంటో ఎన్నికల్లో చూపిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టికెట్ తనకు రాలేదని తెలిశాక కలమట వెంకటరమణ తన కార్యాలయం ముందున్న బ్యానర్లను తొలగించేశారు.



హిరమండలం న్యూ బ్యారేజీ సెంటర్‌లో టీడీపీ జెండాలు, బ్యానర్లు కాల్చివేస్తున్న ఆ పార్టీనాయకులు

అపురూప ఘట్టం



ఐపీఎల్ ప్రారంభోత్సవంలో నరసన్నపేట శ్రీకూచిపూడి నృత్య విద్యాలయం విద్యార్థులు అదరగొట్టారు. విద్యాలయం నిర్వాహకురాలు పి.కీర్తిప్రియ నేతృత్వంలో కె.శ్రీలక్ష్మి, జి.కావ్యశ్రీ, వి.గ్రీష్మ, ఎస్.అనిత, ఎ.లావణ్య, ఎస్.శ్రవంతి, బి.గీత, కె.లక్ష్మిభవాని, జి.అపర్ణ తమ అద్భుత నాట్య విన్యాసాలతో చెన్నై చెపాక్ స్టేడియంలోని ప్రేక్షకులను అలరించారు. ఈ ఘట్టం శ్రీకాకుళానికి దక్కిన గౌరవంగా నిలిచిపోతుందని ఆమె అన్నారు.

- శ్రీకాకుళం న్యూకాలనీ

ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి



శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహించే వివిధ రాజకీయ పార్టీల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ వెల్లడించారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సమావేశాలకు లౌడ్‌స్పీకర్‌లకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలని అన్నారు. అభ్యర్థులు ఒక వాహనానికి నియోజకవర్గంలో తిరగడానికి అనుమతులు తీసుకుంటే ఆ నియోజకవర్గానికే పరిమితం చేయాలన్నారు. లౌడ్ స్పీకర్‌తో ఉన్న వాహనాలకు పాంప్లెట్స్ పంపిణీకి సంబంధించి, కరపత్రాలు, బ్యానర్‌లు, పార్టీ జెండాలు పెట్టుకునేందుకు పోస్టర్‌లు, హోర్డింగ్‌లు పెట్టుకునేందుకు అనుమతులు ఉండాలని అన్నారు. ఆన్‌లైన్‌లో అనుమతులు కావాలంటే సువిధ యాప్‌లో 48 గంటల ముందు లేదా ఆఫ్‌లైన్‌లో సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేయాలని, 24 గంటల్లో అనుమతి పొందుతారని ఆయన తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ జీఆర్ రాధిక

పొందూరు: మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ జీఆర్ రాధిక శుక్రవారం పరిశీలించారు. గోకర్నపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా ఎస్ఐ వై.రవికుమార్‌కు పలు సూచనలు చేశారు. ప్రజలు, నాయకులతో మాట్లాడి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. ఎన్నికలకు ఆటంకం కలిగించే వారిని ముందుగానే గుర్తించి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎస్పీతో పాటు శ్రీకాకుళం డీఎస్పీ శ్రుతి, ఏఎస్ఐ రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

2024 సమరం సన్నద్ధం

కోడ్ ఉల్లంఘిస్తే కేసు నమోదు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంసీసీ అమలు బృందాలతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కోడ్ ఉల్లంఘన సంఘటనలకు స్థానిక అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుమారు 19 రకాల అనుమతులను జారీ చేస్తారని, ఆయా రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఆన్‌లైన్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు, ప్రచారం, వాహనాలు తదితర అన్నిటికీ అనుమతులు తప్పక అవసరమని, దరఖాస్తు చేసిన వెంటనే వీలైనంత త్వరగా అనుమతులు జారీ చేయాలని ఆదేశించారు. ఇంటింటి ప్రచారానికి కూడా అనుమతి ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి జీతం, వేతనం, లేదా గౌరవ భృతి తీసుకొనే ప్రతి ఒక్కరికీ నియమావళి వర్తిస్తుందని, వారు రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో, ప్రచారాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన రవాణా వాహనాలను సమకూర్చడంలో జాప్యం చేయరాదని జిల్లా రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని నివేదికలు నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో అందజేయాలని, పోస్టల్ బ్యాలెట్ విధానంపై ఉద్యోగులందరికీ సూచనలు ఇవ్వాలన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, గడిచిన ఎన్నికల్లో ఓటింగ్ తక్కువగా నమోదైన గిరిజన ప్రాంతాలతో సహా రానున్న వారం రోజుల్లో స్వీప్ కార్యక్రమాలను చేపట్టి వచ్చే ఎన్నికల్లో కనీసం మూడు నుంచి ఐదు శాతం ఓటింగ్ పెరిగేలా కృషి చేయాలని చెప్పారు.

అభ్యర్థులూ కొత్త బ్యాంకు ఖాతా తెరవండి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతాలను తెరవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు సంబంధించి జిల్లాలోని 27 ప్రధాన బ్యాంకుల సీనియర్ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. అభ్యర్థులు తమ పేరున లేదా వారి ఏజెంట్‌తో పాటు జాయింట్ ఖాతాలను కూడా తెరవవచ్చని, అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి ఒక రోజు ముందు కూడా ఖాతా తెరవవచ్చని స్పష్టం చేశారు.

బ్యాంకు ఖాతాలు ఏదైనా బ్యాంకు (సహకార బ్యాంకులతో సహా) లేదా పోస్టాఫీసులో కూడా తెరవవచ్చని, అన్ని బ్యాంకులు ప్రత్యేక కౌంటర్‌ను తెరిచి, ప్రాధాన్యతా ప్రాతిపదికన ఖాతాలో డిపాజిట్, ఉపసంహరణలకు వీరికి అనుమతించాలని, అలాగే బ్యాంకుల నుంచి పెద్ద ఎత్తున జరిగే నగదు ఉపసంహరణ లావాదేవీలపై పూర్తిగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని బ్యాంకులను ఆదేశించారు. జిల్లాలోని 288 వివిధ బ్యాంకుల శాఖలు ప్రతిరోజూ తమకు సూచించిన ఐదు నివేదికలను నిర్దేశిత సమయంలోగా ఈమెయిల్ ద్వారా చేరవేయాలని స్పష్టం చేశారు. ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు జరిగితే బ్యాంకులు జిల్లా ఎన్నికల అధికారికి (డీఈఓ) సమాచారం ఇవ్వాలని, రూ.10 లక్షల కంటే ఎక్కువ విత్‌డ్రా అయితే అన్ని బ్యాంకులు డీఈఓకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, తదుపరి అవసరమైన చర్యల కోసం తాము ఆదాయపు పన్ను శాఖకు సమాచారాన్ని పంపిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో, నగదు రవాణా కోసం ఈఎస్ఎంఎస్ పోర్టల్ నుంచి బ్యాంకుల ద్వారా క్యూఆర్ కోడ్ రశీదులు తీసుకుని దానిని నగదు రవాణా చేసే వాహనంతో పాటు వచ్చే అధికారికి అందజేయాలని చెప్పారు. ప్రయాణ సమయంలో తనిఖీ కోసం ఆపినప్పుడు క్యూఆర్ కోడ్ రశీదు చూపాలని, తనిఖీ చేస్తున్న సమయంలో రవాణా చేస్తున్న నగదు వివరాలు, క్యూఆర్ రశీదుతో సరిపోలకపోతే నగదు స్వాధీనం చేసుకుంటారని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎం.సూర్య కిరణ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఎంవి.తిలక్, డీసీసీబీ సీఈఓ వరప్రసాద్, గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆర్ఎం రాఘవేంద్ర పాల్గొన్నారు.

కోడ్ పాటించాల్సిందే



పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి నూరుల్ ఖమర్

టెక్కలి: రాజకీయ పార్టీల నాయకులంతా ఎన్నికల నియామవళిని కచ్చితంగా పాటించాలని టెక్కలి సబ్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి నూరుల్ ఖమర్ స్పష్టం చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఎలాంటి ఉల్లంఘన చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఎక్కడైనా నియామవళిని ఉల్లంఘిస్తే వారిపై తీవ్రంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఎస్.మోహన్, పి.వైకుంఠరావు, బి.శేషగిరి, బి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'సీసీఎస్ హామీలు అమలు చేయాలి'

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు సీసీఎస్(క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ) యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలో రాష్ట్రస్థాయి సీసీఎస్ డెలిగేట్ల సమావేశం సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఈయూ సీసీఎస్ డెలిగేట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంయూ కూటమి ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నో హామీలిచ్చి అమలు చేయలేదని గుర్తు చేశారు. సొసైటీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే లోను పెట్టిన 24 గంటల్లో ఇప్పిస్తామన్న హామీ ఏమైందని అడిగారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో కో–ఆపరేటివ్ స్టోర్స్ పెట్టి తక్కువ ధరకే సరకులు పంపిణీ చేస్తామన్నారని, ఆ విషయం కూడా మరచిపోయారన్నారు. ఈయూ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి.భానుమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సీసీఎస్ యాజమాన్య కమిటీ డెలిగేట్లతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తూ ఉద్యోగులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. అనంతరం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించారు.

కన్నులపండువగా కామదహనోత్సవం



శ్రీకూర్మంలోని కూర్మనాథాలయంలో..



శ్రీముఖలింగంలో కామదహోనత్సవం

గార: ప్రఖ్యాత వైష్ణవ క్షేత్రం శ్రీకూర్మంలో శుక్రవారం సాయంత్రం నుంచి డోలోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరాగా స్వామి తిరువీధి, అనంతరం కామదహనంతో తొలిరోజు ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఫాల్గుణ శుద్ధ చతుర్దశి నాడు మఘ నక్షత్రంలో జరిపే ఈ కామదహనం తిలకించిన భక్తులకు మోక్షప్రాప్తి కలుగుతుందని స్థలపురాణం. ఈ దహనంలో ఏర్పడిన యజ్ఞ భస్మాన్ని తీసుకొనేందుకు భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ జి. గురునాథం, ఏఎంసీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, సర్పంచ్ గోరు అనిత, వైస్ ఎంపీపీ అందవరపు బాలకృష్ణమూర్తి, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు స్వామిని దర్శించుకున్నారు.

శ్రీముఖలింగంలో..

జలుమూరు: డోలోత్సవాల్లో భాగంగా శ్రీముఖలింగేశ్వరునికి శనివారం కామదహనోత్సవం ఘనంగా జరిగింది. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో దక్షిణ ముఖంగా మంగళ వాయిద్యాలు నడుమ మధ్య ఊరేగించాక కామదహనోత్సవం నిర్వహించారు.

28న తపాలా అదాలత్

శ్రీకాకుళం అర్బన్: విశాఖపట్టణంలోని ఎంవీపీ బస్టాండ్ పక్కన ఉన్న పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయంలో ఈనెల 28వ తేదీన ఉదయం 11గంటలకు తపాలా అదాలత్ నిర్వహించనున్నట్లు పోస్ట్ మాస్టర్ జనరల్ ఏడీ కేవీడీ సాగర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తపాలా సర్వీసులకు సంబంధించిన ప్రత్యేక, వ్యక్తిగత ఫిర్యాదులు పరిష్కరిస్తామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా, అనకాపల్లి జిల్లా, డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి, కాకినాడ, పార్వతీపురం మన్యం జిల్లా, శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం తపాలా వినియోగదారులు ఈ సమస్యలపై ఈనెల 27వ తేదీ లోగా 113వ తపాలా అదాలత్ అను శీర్షికతో కేవీడీ సాగర్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్టణం –530017 చిరునామాకు పంపించాలని తెలిపారు.

ఆదిత్యుని సన్నిధిలో సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర సెక్రటరీ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ కె.హర్షవర్ధన్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, అధికార సిబ్బంది ప్రత్యేకంగా స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనాన్ని అందజేసి, ఆలయ విశిష్టతను వివరించారు.కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, ఆలయ సిబ్బంది బిఎస్.చక్రవర్తి పాల్గొన్నారు. శ్రీకూర్మం కూర్మనాథుడిని కూడా ఆయన దర్శించుకున్నారు.



ఆదిత్యుని జ్ఞాపికను హర్షవర్ధన్‌కు అందజేస్తున్న శంకరశర్మ

'విద్యార్థులు లక్ష్యంతో చదవాలి'



మాట్లాడుతున్న వైస్ చాన్స్‌లర్ రజిని

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేఆర్ రజిని అన్నారు. వర్సిటీలోని మహాత్మా జ్యోతిరావు పూలే న్యాయ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీసీ మాట్లాడుతూ న్యాయ విద్య పూర్తయిన తర్వాత సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందన్నారు. న్యాయవాదిగా, న్యాయ శాఖ అధికారిగా, సమాజంలో గుర్తింపు లభించే ఇతర వృత్తుల్లో సైతం రాణించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో రెక్టార్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ పి.సుజాత, కోర్సు కోఆర్డినేటర్ వై.రాజేంద్రప్రసాద్, న్యాయ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు జేకే ఎల్.సుజాత, జి.జయలక్ష్మి, టాంకాల బాలకృష్ణ, చిన్నారావు, మన్మధరావు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సురేష్ కుటుంబానికి చెక్ అందజేత



కానిస్టేబుల్ సురేష్ భార్య శిరీషకు చెక్ అందజేస్తున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లాలోని బూర్జ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ.. ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన కె.సురేష్ కుటుంబానికి అడిషనల్ కార్పస్ ఫండ్ రూ.లక్ష నగదు చెక్కును ఎస్పీ జీఆర్ రాధిక అందజేశారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన కానిస్టేబుల్ సురేష్ భార్య శిరీషకు ఎస్పీ తన చాంబరులో ఈ చెక్కు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సురేష్ మరణం చాలా బాధాకరమని, ధైర్యంగా ఉండాలని, జిల్లా పోలీసు శాఖ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మిగిలిన ప్రయోజనాలు త్వరితగతిన వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఏఓ సీహెచ్ గోపినాథ్ ఉన్నారు.

జగనన్నను సీఎం చేసేందుకు సిద్ధం



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: జగనన్నను మళ్లీ సీఎం చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని తర్లి గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎంతో మేలు పొందామని, సంక్షేమ ఫలాలు తమకు పూర్తిస్థాయిలో అందాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసేందుకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. శుక్రవారం మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వీరు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి వచ్చారు. వీరికి కృష్ణదాస్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, నక్క తులసీ దాస్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి



ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావుకు వినతి ఇస్తున్న ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఏపీఎస్ ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావును శుక్రవారం శ్రీకాకుళంలోని అంబేడ్కర్ ఆడిటోరియం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీ రమణ, రాష్ట్ర కార్యదర్శి పి.నానాజీ, కె.బాబూరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఎస్ఎస్ఆర్ శర్మ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు టి.ముత్యాలరావు, జిల్లా అధ్యక్షుడు డి.కిరణ్‌కుమార్, డిప్యూటీ కార్యదర్శి ఆర్.కృష్ణారావు, జిల్లా కోశాధికారి నవీన్‌కుమార్, ఎం.అనిల్‌కుమార్, పి.మధుసూదన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు జిల్లాకు వచ్చిన ఆర్టీసీ ఎండీ పోలీసు కార్యాలయానికి వెళ్లడంతో ఎస్పీ జీఆర్ రాధిక మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేశారు.

నీలమణి దుర్గ హుండీ ఆదాయం రూ.3.45 లక్షలు



నీలమణి దుర్గ ఆలయంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

పాతపట్నం: ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారి హుండీ కానుకల ద్వారా రూ.3,45,512 ఆదాయం లభించిందని ఆలయ ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓ టి.వాసుదేవరావులు తెలిపారు. 29 రోజులకు ఈ ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం ఉదయం లెక్కించామని, శ్రీ ఉమారుద్రకోటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.సుకన్య పర్యవేక్షించారన్నారు. బంగారం 30 గ్రాములు, 200 మిల్లీగ్రాములు, వెండి 2 కేజీల 50 గ్రాములు లభించిందన్నారు. లెక్కింపులో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా రబీ వరి కోతలు



జొన్నవలస వద్ద యంత్రాల ద్వారా వరికోతలు చేస్తున్న రైతులు

ఆమదాలవలస రూరల్: మండలంలోని జొన్నవలస, మునగవలస, రామచంద్రాపురం తదితర గ్రామాల్లో రబీ వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. సాగునీటి కాలువల ద్వారా సకాలంలో నీరు విడుదల కావడంతో ఈ ఏడాది వరి పంటలు బాగా దిగుబడులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీపై ఎరువులు అందించడంతో రబీ సీజన్‌లో వరి పంటలను సాగు చేయడానికి ఆస్కారం కలిగిందని అంటున్నారు. ప్రస్తుతం వరి పంట యంత్రాల ద్వారా కోతలు చేసి నూర్పిడిలు జరుపుతున్నారు.

రూ.3లక్షల విలువైన గంజాయితో బీహారీలు అరెస్టు



గంజాయితో దొరికిన నిందితులను చూపుతున్న పలాస జీఆర్పీ పోలీసులు

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ వద్ద జీఆర్పీ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 60 కిలోల గంజాయితో ఇద్దరు బీహార్ వాసులు పట్టుబడ్డారని జీఆర్పీ సీఐ కె.వెంకటరావు, ఎస్ఐ షరీఫ్ తెలిపారు. జీఆర్పీ హెచ్‌సీ కోదండరావు, పీసీ ఎం.సంతోష్‌కుమార్, బి.దేవేంద్రనాథ్, పి.రమేష్‌బాబు, శ్రీనివాసరావు, తేజ, సిబ్బందితో కలిసి పలాస రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారంలో ముమ్మర తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా బీహార్ రాష్ట్రానికి చెందిన ఎండీ శ్యామ్‌సార్, ఎండి సామిన్ అనే ఇద్దరు వ్యక్తులు గుణుపూర్ నుంచి పలాస రైల్వే స్టేషన్ వచ్చి సికింద్రాబాద్ వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా జీఆర్పీ పోలీసులు గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరి వద్ద నుంచి రూ.3 లక్షల విలువగల 60 కిలోల గంజాయిను సీజ్‌ను చేసి అనంతరం ఇరువురిని రిమాండ్ చేసి జైలుకు తరలించారు.

ఆదిత్యాలయం ముందు..

- గుండెపోటుతో విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి



కుప్పకూలిపోయిన భాస్కరరావు వద్ద విలపిస్తున్న భార్య కృష్ణవేణి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి దర్శనానికి వచ్చిన నరసన్నపేటకు చెందిన రిటైర్డ్ టీచర్ ఉదండరావు వెంకట భాస్కరరావు (70) అకస్మాత్తుగా గుండెపోటుతో ఆలయ ఆవరణలోనే మృతి చెందారు. భార్య కృష్ణవేణితో కలిసి శుక్రవారం ఉదయం ఆదిత్యుని దర్శనానికి వచ్చిన భాస్కరరావు.. సెక్యూరిటీ పాయింట్ రోడ్డు వద్దనే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో ఆలయ సెక్యూరిటీ, అధికార సిబ్బంది అప్రమత్తమై 108 వాహనానికి కాల్ చేశారు. అయితే వారు వచ్చి ఆయన మృతి చెందినట్లు తెలిపారు. అనుకోని ఈ సంఘటనతో నిశ్చేష్టురాలైన భార్య ఆయన మృతదేహం వద్ద రోదించిన తీరు కంటతడి పెట్టించింది. శుద్ధి కార్యక్రమాలు నిర్వహించాక సర్వ దర్శనాలకు అనుమతించారు. భాస్కరరావు మృతితో స్వస్థలం నరసన్నపేటలోని మారుతీనగర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి.

ప్రముఖ వైద్యుడు రాజేంద్రనాయుడు కన్నుమూత



డాక్టర్ శ్రీరామినేని రాజేంద్రనాయుడు

శ్రీకాకుళం: జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్రీరామినేని రాజేంద్రనాయుడు(90) శుక్రవారం వేకువజామున మృతి చెందారు. 1969లో చిత్తూరు జిల్లా నుంచి శ్రీకాకుళం వచ్చి ప్రభుత్వ వైద్యునిగా చేరిన ఈయన ఐదేళ్ల తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేశారు. శ్రీకాకుళంలోనే వైద్య సేవలందిస్తూ మన్ననలు పొందారు. ఈయన మరణించే ఐదు రోజుల ముందు వరకు వైద్యసేవలందిస్తూనే ఉన్నారు. రాజేంద్రనాయుడు అంత్యక్రియలు శుక్రవారం పూర్తయ్యాయి. డాక్టర్ మృతిపై రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, ల్యాబ్ టెక్నీషియన్సు అసోసియేషన్ అధ్యక్షుడు పూడిపెద్ది రవీంద్రనాథ్ సంతాపం తెలిపారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

టెక్కలి రూరల్: స్థానిక సర్వమంగళ వీధికి చెందిన ససపల కుమార స్వామి అనే యువకుడిపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం టెక్కలి సీఐ పి.పైడయ్య పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సర్వమంగళ వీధికి చెందిన కుమారస్వామి తన కుమార్తెను ప్రలోభపెట్టి, ఎవరూ లేని సమయం చూసి ఇంటిలోకి వచ్చి బీరువా తాళాలు తీసుకుని రెండు బంగారు హారాలు దొంగిలించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942-270919

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1) ప్రకారం నోటీసు (స్థిరాస్తుల కొరకు)

క్రింది సంతకందారుడు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారు / సహ–ఋణగ్రహీతలకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజులలోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన **డిమాండ్ నోటీసు** ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు / హామీదారులు / సహ–ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తులను సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారుడు దిగువ తెలిపిన **తేదీలలో లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతలు / హామీదారులు / సహ–ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ–ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించగలరు.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీత / హామీదారు / సహ–ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / సహ–ఋణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

నోటీసు, ఋణగ్రహీతల వివరములు

1) లోలుగు బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.96533 09711

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) మెస్సర్స్ శ్రీనాగ గాయత్రి స్టోన్ క్రషర్, ప్రొప్రయిటర్ : శ్రీ లోలుగు శ్రీరాములు నాయుడు, మెయిన్ రోడ్, లోలుగు గ్రామం, పొందూరు, శ్రీకాకుళం జిల్లా–532168. 2) శ్రీ లోలుగు శ్రీరాములు నాయుడు, తండ్రి. చిన్నప్పల నాయుడు, డి.నెం.5–89, మెయిన్ వీధి, లోలుగు గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా–532168.

హామీదారులు : 1) శ్రీమతి లోలుగు అనురాధ, భర్త. శ్రీరాములునాయుడు, డి.నెం.5–89, మెయిన్ వీధి, లోలుగు గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా–532168. 2) శ్రీమతి కురిటి సునీత, భర్త. లేట్ జనార్ధనరావు, ఇంటి నెం.1–110, మెయిన్ రోడ్, గార గ్రామం, గారమండల్, శ్రీకాకుళం జిల్లా–532405.

బకాయి సొమ్ము : తేది.29.08.2023 నాటికి రూ.41,80,608.78 పై (అక్షరాల నలభై ఒక్క లక్షల ఎనభై వేల ఆరు వందల ఎనిమిది రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.

డిమాండ్ నోటీసు తేది : 31.08.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 19.03.2024

స్థిరాస్తుల వివరములు

ప్రైమరీ సెక్యూరిటీ : ఎకరా 5.42 సెంట్లు విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి

1) శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి, పొందూరు, పొందూరు మండలం, లోలుగు పంచాయితీ, లోలుగు గ్రామం వద్ద గల సర్వే నెం.6/1 ప్రకారం ఎకరా 1.35 ½ లేదా 0.542 హెక్టార్లు విస్తీర్ణంలోని మెట్ట భూమి రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2568/2004 తేది.24.11.2004 ప్రకారం హద్దులు : తూర్పు : వఙకూరు కృష్ణవేణి గారి మెట్ట భూమి, దక్షిణం : వఙకూరు వెంకట సత్య సాంబశివ రావు గారి మెట్ట భూమి, పడమర : కొండ, ఉత్తరం : రోడ్డు

2) శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి, పొందూరు, పొందూరు మండలం, లోలుగు పంచాయితీ, లోలుగు గ్రామం వద్ద గల సర్వే నెం.6/1 భాగం ప్రకారం ఎకరా 1.35 ½ లేదా 0.542 హెక్టార్లు విస్తీర్ణంలోని మెట్ట భూమి రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2669/2004 తేది.13.12.2004 ప్రకారం హద్దులు : తూర్పు : కొండ, దక్షిణం : వఙకూరు కృష్ణవేణమ్మ గారి మెట్ట భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం : కృష్ణాపురం సరిహద్దు మరియు మెలకలపల్లి అనంతరావు గారి మెట్ట భూమి.

3) శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి, పొందూరు, పొందూరు మండలం, లోలుగు పంచాయితీ, లోలుగు గ్రామం వద్ద గల సర్వే నెం.6/1 భాగం ప్రకారం ఎకరా 1.35 ½ లేదా 0.542 హెక్టార్లు విస్తీర్ణంలోని మెట్ట భూమి రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2771/2004 తేది.28.12.2004 ప్రకారం హద్దులు : తూర్పు : కొండ, దక్షిణం : రెడ్డి తవుడు మరియు వరహాలమ్మ గార్ల మెట్ట భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం : లోలుగు శ్రీరాములు నాయుడు గారి మెట్ట భూమి

4) శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి, పొందూరు, పొందూరు మండలం, లోలుగు పంచాయితీ, లోలుగు గ్రామం వద్ద గల సర్వే నెం.6/1 భాగం ప్రకారం ఎకరా 1.35 ½ లేదా 0.542 హెక్టార్లు విస్తీర్ణంలోని మెట్ట భూమి రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.190/2005 తేది.01.02.2005 ప్రకారం హద్దులు : తూర్పు : కొండ, దక్షిణం : లోలుగు శ్రీరాములు నాయుడు గారి మెట్ట భూములు, పడమర : రోడ్డు, ఉత్తరం : లోలుగు శ్రీరాములు నాయుడు గారి మెట్ట భూములు

మరియు ప్లాంట్ మరియు మెషినరీ యొక్క హైపోథికేషన్ (బ్యాంక్ ఫైనాన్స్ నుండి సృష్టించబడిన ఆస్తులు)

కొలేటరల్ సెక్యూరిటీ : 1) ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం టౌన్, ఫజుల్‌బాగ్‌పేట, పురుషోత్తం నగర్ కాలనీ, 5వ క్రాస్ రోడ్ (ఎస్/ఆర్), డి.నెం.16–15–12 దగ్గర, ప్లాట్ నెం.246, సర్వే నెం.100/5 భాగం వద్ద గల 373.33 చ॥గ॥లు విస్తీర్ణంలోని సెమీ–అర్బన్ భూమి శ్రీమతి లోలుగు అనురాధ, భర్త. ఎల్ శ్రీరాములు నాయుడు (ఆస్తి యజమాని) గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.247, పడమర : పి.ఎన్ కాలనీ 2వ మెయిన్ రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.268, దక్షిణం : 5వ క్రాస్ రోడ్డు. కొలతలు : తూర్పు నుండి పడమర : 48 అ॥లు లేదా 14.630 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 70 అ॥లు లేదా 21.336 మీ॥లు.

2) ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం టౌన్, ఖాజీపేట పంచాయతీ, అరసవల్లి రోడ్, ప్లాట్ నెం. 7, ఎపిఐ ఐటిఐ ఎదురుగా, పాత సర్వే నెం.23/3ఎ, కొత్త సర్వే నెం.20/1,2 భాగం వద్ద గల 288.88 చ॥గ॥లు విస్తీర్ణంలోని సెమీ–అర్బన్ భూమి శ్రీమతి కురిటి సునీత, భర్త. లేటు జనార్ధన రావు (ఆస్తి యొక్క యజమాని) గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.6, పడమర : ప్లాట్ నెం.8, ఉత్తరం : 24 అడుగుల లే–అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.16. కొలతలు : తూర్పు నుండి పడమర : 40 అ॥లు లేదా 12.192 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 65 అ॥లు లేదా 19.812 మీటర్లు.

2) కిల్లిపాలెం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.91371 17481

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ వంకల విష్ణు, తండ్రి. అప్పన్న, 3–7/ఎ, మెయిన్ వీధి, పెద్దపాడు, పెద్దపాడు గ్రామం, శ్రీకాకుళం జిల్లా–532401. 2) శ్రీ వంకల అప్పన్న, తండ్రి. దాలెప్పుడు, ఇంటి నెం.3–7, మెయిన్ రోడ్డు, పొందర వీధి, పెద్దపాడు గ్రామం, శ్రీకాకుళం జిల్లా–532401. 3) శ్రీ రాకోటి ఈశ్వర రావు, తండ్రి. తవిటయ్య లేటు, ఇంటి నెం.1–39, జలిపినాయుడు పేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్–532410.

బకాయి సొమ్ము : తేది.06.10.2023 నాటికి రూ.5,18,760/- (అక్షరాల ఐదు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.

డిమాండ్ నోటీసు తేది : 06.10.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 20.03.2024

స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం మండలం, పెద్దపాడు పంచాయితీ, పెద్దపాడు రెవెన్యూ గ్రామం వద్ద గల కొత్త సర్వే నెం.222/4, పాత సర్వే నెం.512/4 లోని 485.694 చ॥గ॥లు విస్తీర్ణంతో గల నివాసయోగ్యమైన స్థలం శ్రీ వంకల అప్పన్న, తండ్రి. దాలెప్పుడు గారికి చెందినది. ఆస్తి యొక్క హద్దులు : తూర్పు : దామోదర భద్రయ్య మరియు ఇతరులు యొక్క స్థలం, పడమర : వరదబట్టి, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : వరదబట్టి మరియు చోడిమూడి రామయ్య గారి గుడ్డి.

3) అరసవల్లి బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.93218 22685

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ (లేటు), తండ్రి. ప్రసాద రావు, డోర్ నెం.7–6–1–28, రెడ్డిక వీధి, దుర్గా దేవి గుడి, శ్రీకాకుళం, ఆం.ప్ర–532001. 2) శ్రీ చవిటిపల్లి అప్పల రాజు, తండ్రి. ప్రసాద రావు, డోర్ నెం.7–6–1–28, రెడ్డిక వీధి, దుర్గా దేవి గుడి, శ్రీకాకుళం, ఆం.ప్ర–532001. మరణించిన శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ వారి యొక్క చట్టరీత్యా వారసులు : 1(ఎ). శ్రీమతి చవిటిపల్లి భవాని, భర్త. శ్రీ చవిటిపల్లి సాయి మోహన్ (లేటు), డోర్ నెం. 7–6–1–28, రెడ్డిక వీధి, దుర్గా దేవి గుడి, శ్రీకాకుళం, ఆం.ప్ర–532001. 1(బి). Miss. చవిటిపల్లి కుసుమ (ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మైనర్ యొక్క సహజ సంరక్షకురాలు తల్లి శ్రీమతి చవిటిపల్లి భవాని), తండ్రి. శ్రీ చవిటిపల్లి సాయి మోహన్, డోర్ నెం.7–6–1–28, రెడ్డిక వీధి, దుర్గా దేవి గుడి, శ్రీకాకుళం, ఆం.ప్ర–532001. 1(సి). శ్రీ చవిటిపల్లి తుషాంత్ (ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మైనర్ యొక్క సహజ సంరక్షకురాలు తల్లి శ్రీమతి చవిటిపల్లి భవాని), తండ్రి. శ్రీ చవిటిపల్లి సాయి మోహన్, డోర్ నెం.7–6–1–28, రెడ్డిక వీధి, దుర్గా దేవి గుడి, శ్రీకాకుళం, ఆం.ప్ర–532001.

బకాయి సొమ్ము : తేది.06.08.2023 నాటికి రూ.13,86,261.42 పై (అక్షరాల పదమూడు లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.

డిమాండ్ నోటీసు తేది : 13.09.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 20.03.2024

స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, శ్రీకాకుళం టౌన్, చౌక్ వార్డు, ఏనుగుల మహల్ వీధి యొక్క ఉత్తరం వైపున, మున్సిపల్ సిమెంట్ రోడ్డు, జిల్లా రిజిస్ట్రార్ యొక్క అధికార పరిధిలోని, శ్రీకాకుళం రెవెన్యూ సర్వే నెం॥182/120, టౌన్ సర్వే నెం.337 వద్ద గల విస్తీర్ణం 116.17 చ॥గ॥లు. ఆస్తి యొక్క హద్దులు : తూర్పు : సి.హెచ్. సాయి మోహన్, సి.హెచ్. అప్పల రాజు మరియు చవిటిపల్లి ఆదినారాయణ గార్ల ఉమ్మడి గోడ, దక్షిణం : ఉమ్మడి రాస్తా, పడమర : మున్సిపల్ సిమెంట్ రోడ్డు, ఉత్తరం : వినుపల్లి రమణమ్మ మరియు రేగు అప్పన్న గార్ల ఎసిసి ఇల్లు.

4) ఎచ్చెర్ల బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.93245 01281

ఋణగ్రహీతల యొక్క పేర్లు : 1) శ్రీ పూజారి సత్యనారాయణ, తండ్రి. పూజారి అప్పలస్వామి లేటు, 2) శ్రీమతి పూజారి శైలజ, భర్త. పూజారి సత్యనారాయణ.

బకాయి సొమ్ము : తేది.18.12.2023 నాటికి రూ.13,46,372.04 పై (అక్షరాల పదమూడు లక్షల నలభై ఆరు వేల మూడు వందల డెబ్బై రెండు రూపాయల నాలుగు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు.

డిమాండ్ నోటీసు తేది : 21.12.2023 — లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకున్న తేది : 20.03.2024

స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, అరసవల్లి గ్రామం, ఖాజీపేట పంచాయితీ, అరసవల్లి రూరల్, సర్వే నెం.24/8, 9 మరియు సర్వే నెం.25/2 భాగం వద్ద గల మొత్తం విస్తీర్ణం 226 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 28.25 చ॥గ॥లు విస్తీర్ణంలోని ప్లింత్ ఏరియా 986 చ॥అ॥లుతో గల 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్–2 తో ఉన్న రాగిని రోహిత్ అబోడ్ అపార్ట్‌మెంట్ నందు నివాసయోగ్యమైన ఫ్లాట్ కలదు. కొలతలు : తూర్పు నుండి పడమర : 36 అ॥లు (10.9728 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం : తూర్పు వైపున – 58 అ॥లు (17.678 మీటర్లు) & పడమర వైపున – 55 అ॥లు (16.764 మీటర్లు). అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.3, దక్షిణం : లే–అవుట్ రోడ్డు, పడమర : ఫ్లాట్ నెం.1, ఉత్తరం : బంకుపల్లి కృష్ణమూర్తి గారి ఆస్తి. 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్–2 హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.ఎస్–1 మరియు లిఫ్ట్ మరియు మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

తేది : 22.03.2024
స్థలం : శ్రీకాకుళం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీకాకుళం రీజియన్